క్లుప్తంగా

బతుకమ్మ పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల: పట్టణంలోని 9వ వార్డులో పిడుగురాళ్ల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మాదాల కిరణ్ కుమార్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ పూజల్లో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం 9వ వార్డులోని మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రజలంతా ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మాదాల కిరణ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోనంకి గ్రామంలో వైద్య శిబిరం



పిడుగురాళ్లరూరల్: మండలంలోని కోనంకి గ్రామంలో గల కల్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎం.ఫణికుమార్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఎంవీఎస్ సునీల్‌కుమార్, ఎంబీబీఎస్ డాక్టర్ కేవీ సుబ్బారావులు హాజరయి, 100 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి వచ్చి వైద్య సేవలు చేసిన వైద్య బృందాన్ని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ముత్తారెడ్డి, రమణారెడ్డి, అంజిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి హామీ గ్రామ సభలు

కారెంపూడి: మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులను గుర్తించేందుకు మహాత్మాగాంధీ జయంతి రోజు గురువారం గ్రామ సభలు నిర్వహించాలని ఎంపీడీవో జి.శ్రీనివాసరెడ్డి బుధవారం ఆదేశించారు. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో 2026-27 సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న పనులను గుర్తించాలని తెలిపారు. పనులు గుర్తించడంతో పాటు చేయాల్సిన ప్రణాళికలను కూడా రూపొందించాలని కోరారు.

మహిషాసుర మర్దినిగా.. జగన్మాత

దసరా శరన్నవరాత్రులలో భాగంగా వివిధ గ్రామాల్లోని పలు ఆలయాల్లో బుధవారం మహిషాసుర మర్దినిగా అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

– రెంటచింతల/ కారెంపూడి/ దాచేపల్లి/దుర్గి/పిడుగురాళ్ల



సత్రశాలలో మహిషాసుర మర్దినిగా భ్రమరాంబికాదేవి



సత్రశాల దేవస్థానంలో హోమంలో పాల్గొన్న భక్తులు



వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో...



రెంటచింతలలో వాసవీ కన్యకాపరమేశ్వరి



రెంటచింతల చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో...



దుర్గిలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు




పిడుగురాళ్ల...సత్యసాయి మందిరంలో...



దాచేపల్లిలో మహిషాసుర మర్దినిగా అంకమ్మ తల్లి



దాచేపల్లి రెడ్లబజార్‌లో...



ప్రత్యేక వేషధారణలో నృత్యాలు చేస్తున్న కళాకారులు



దాచేపల్లి కన్యకాపరమేశ్వరి ఆలయంలో...



మహాలక్ష్మీ దేవాలయంలో కుంకుమ పూజల్లో మహిళలు



మహిషాసుర మర్దినిగా కనకదుర్గమ్మ,



ప్రత్యేక అలంకరణలో నాగుల గుడి అమ్మవారు

మహిషాసుర మర్దినిగా వాసవీ అమ్మవారు

మాచర్ల: పట్టణంలోని పాత మాచర్లలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు శ్రీనివాసశర్మ, దత్తు, రాఘవల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసినట్లు చైర్మన్ భవనాశి వెంకటేశ్వర్లు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 రోజులుగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీ అమ్మవారిని వివిధ రూపాల్లో భక్తులు దర్శనం చేసుకున్నారన్నారు. అదే విధంగా పూజలో పాల్గొన్న దంపతులకు కట్టమూరి సతీష్, కంభంపాటి వెంకట రమణ ప్రతి రోజూ లక్కీడిప్ ద్వారా ఒక్కొక్కరికి రూ.10 వేల విలువైన వెండి ప్లేటును అందించారన్నారు. భక్తులకు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం తీర్థ ప్రసాదాలు దాతల సహకారంతో అందించామన్నారు.



మహిషాసుర మర్దిని అలంకరణలో వాసవి అమ్మవారు

కార్యక్రమంలో సన్నిధి హనుమంతరావు, కూనిశెట్టి చిన వెంకటేశ్వర్లు, జక్కా హరికృష్ణ, మారం సత్యనారాయణ, రంగా జనార్ధనరావు, పోలూరి సత్యనారాయణ, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, భవనాశి రవితేజ, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులున్నారు.

నేడు పుష్పశయ్య

దసరా పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయంలో నేడు పుష్పశయ్య కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాయంత్రం పట్టణంలో రథం ఊరేగింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ రథోత్సవంలో మహిళలు, చిన్నలు, పెద్దలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

వ్యవసాయ పరికరాల ధరలు తగ్గుదల

జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ నారాయణ శాస్త్రి

పిడుగురాళ్ల: దేశ వ్యాప్తంగా జీఎస్టీ తగ్గడంతో వ్యవసాయ పనిముట్లపై 12 నుంచి 5 శాతం వరకు జీఎస్టీ తగ్గిందని పిడుగురాళ్ల జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి తెలిపారు. పట్టణంలోని మార్కెట్లో ఏడీఏ కార్యాలయం వద్ద జీఎస్టీపై రైతులకు కమర్షియల్ ట్యాక్స్, వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి మాట్లాడుతూ.. వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీ కేంద్ర ప్రభుత్వం 5 శాతానికి తగ్గించిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. ఏడీఏ బి.శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో డ్రోన్లు, ఆధునిక యంత్రాలను ఉపయోగించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఏవో ఎం.సంధ్యారాణి, జీఎస్టీ నోడల్ ఆఫీసర్ బాబు, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయండి

పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మాచర్ల: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు జాన్ వెస్లి పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దళిత క్రిస్టియన్లను ఏకం చేసి పార్టీని బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పీఆర్కేను కలిసిన వారిలో నాగెండ్ల యాకోబు, ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల సుందరరావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, నాయకులు బొంగురు, యాకోబు, జీవన్ తదితరులున్నారు.

బాలాత్రిపుర సుందరిని దర్శించుకున్న పీఆర్కే దంపతులు



అమ్మవారికి పూజలు చేస్తున్న పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి ఆయన సతీమణి రమాదేవి

మాచర్ల: నవరాత్రులను పురస్కరించుకొని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సతీమణి రమాదేవి యర్రగొండపాలెం సమీపంలోని త్రిపురాంతకంలో వేంచేసియున్న బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారి దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరికీ విజయదశమి సందర్భంగా మేలు జరగాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులతో పాటు పలువురు వారికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులను పీఆర్కే కుటుంబం పొందేందుకు ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాసు, ఆరే శ్యామల, యెనుముల

దాచేపల్లి: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని రెడ్ల బజారులో ఏర్పాటు చేసిన అమ్మవారిని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల బుధవారం రాత్రి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో వారిని సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. గత 19 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను కాసు అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కోట కృష్ణ, షేక్ సుభాని, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్ రెడ్డి, అధికార ప్రతినిధి షేక్ జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్లు కొమరబత్తిన విజయకుమార్, షేక్ ఖాదర్ బాషా, నాయకులు కోలా శ్రీనివాసరెడ్డి, గాదె రామకృష్ణ రెడ్డి, కోలా నర్సింహారెడ్డి, కుందూరు తిరుపతి రెడ్డి, మునగా శ్రీనివాసరావు, దాడీ, పాపా తదితరులు ఉన్నారు. అనంతరం మాజీ చైర్మన్ మునగా పున్నారావు ఇంటికి మాజీ ఎమ్మెల్యే కాసు వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య ఇంటికి కూడా వెళ్లి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే కాసు మాట్లాడి అల్పాహారం చేశారు.



అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, పక్కన యెనుముల

వైఎస్సార్‌సీపీ శ్రేణులకు డిజిటల్ బుక్ శ్రీరామరక్ష



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

రెంటచింతల: కూటమి నాయకుల వేధింపులకు గురైన వైఎస్సార్‌సీపీ శ్రేణులకు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకువచ్చిన డిజిటల్ బుక్ శ్రీరామరక్ష అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రెంటచింతలలోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న మహానేత వైఎస్సార్ కాంశ్య విగ్రహం వద్ద ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులతో కలిసి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి గురైన వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రతి ఒక్కరూ ఈ యాప్ ద్వారా డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పాముల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నవులూరి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు గాలి ప్రతాప్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు ఏరువ ప్రతాప్‌రెడ్డి, చల్లా మట్టారెడ్డి, పాలువాయిగేటు సర్పంచ్ గొలమారి నాగలక్ష్మి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ చింత సుబ్బారావు, నాయకులు తుమ్మా ఇన్నారెడ్డి, యర్రెద్దు శ్రీనివాసరెడ్డి, పేర్ల ముత్తయ్య, కొమ్మారెడ్డి మల్రెడ్డి, పులి ఓబుల్‌రెడ్డి, పమ్మి సీతారామిరెడ్డి, గొట్టం భాస్కర్‌రెడ్డి, శాంతిరెడ్డి గురవారెడ్డి, పులి కోటిరెడ్డి, దేవిరెడ్డి నారపరెడ్డి, మార్క్, ఆదూరి సాగర్‌మల్రెడ్డి, యాంపాటి ప్రతాప్‌రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ముక్కంటి, ఇగుటూరి మల్లారెడ్డి, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గుదె గురవారెడ్డి, పులి గంగిరెడ్డి, గొట్టం శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.